మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :104 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 10-09-2024 పేజీలు :4 వెల : 2రూ


## పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా అరికపూడి గాంధీ..

### కాంగ్రెస్ సర్కార్‌పై హరీష్ రావు ఫైర్..



**నమస్తే హైదరాబాద్ :** పబ్లిక్ అకౌంట్స్, ఎస్టిమేషన్, పబ్లిక్ టేకింగ్ కమిటీలను ఏర్పాటు చేస్తూ తెలంగాణ శాసనసభ ఉత్తర్వులు జారీ చేసింది. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా అరికపూడి గాంధీ నియమించింది. ఎస్టిమేషన్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఎన్.పద్మావతిరెడ్డి.. పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్‌గా కె.శంకరయ్య నియమితులయ్యారు. ఒక్కో కమిటీలో 12 మంది చొప్పున సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే పీఏసీ చైర్మన్‌గా అరికెపూడి గాంధీని నియమించడంపై బీఆర్ఎస్ మండిపడింది. ఇలా చేయడం సమంజసం కాదని.. ఆనవాయితీని తుంగలో తొక్కారంటూ విమర్శించింది.ప్రతిపక్షాలకు పీఏసీ చైర్మన్ పదవి ఇవ్వడం ఆనవాయితీ అన్న హరీష్‌రావు.. కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్న అరికెపూడి గాంధీకి ఆ పదవి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని.. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకుని చెప్పే నీతి మాటలన్నీ అబద్ధాలే అని విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్‌కు చెందిన కేసీ వేణుగోపాల్‌కు పీఏసీ చైర్మన్ పదవి ఇప్పించుకున్నారని.. ఇక్కడ మాత్రం సొంత పార్టీ వారికే ఈ పదవి ఇచ్చుకున్నారని మండిపడ్డారు.

# చేనేతలకు రుణమాఫీ...



### సీఎం రేవంత్ సంచలన ప్రకటన.. వెంటనే ఆదేశాలు జారీ..!

**నమస్తే హైదరాబాద్ :** సంచలన నిర్ణయాలతో పాలనలో తనదైన మార్క్ చూపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. మొన్నటివరకు రైతులకు 2 లక్షల మేర రుణమాఫీ చేసిన రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పుడు నేతన్నలకు కూడా రుణమాఫీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలిచ్చారు. హైదరాబాద్ నాంపల్లిలో ఐఐహెచ్‌టీని సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఐఐహెచ్‌టీని ప్రారంభించడం సంతోషకరమని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. తెలంగాణకు చెందిన విద్యార్థులు ఏపీ, ఒడిశాకు వెళ్లి హ్యాండ్లూమ్ కోర్సులు చదవాల్సి వస్తోందన్న రేవంత్ రెడ్డి.. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో మాట్లాడి ఐఐహెచ్‌టీకి అనుమతులు తీసుకొచ్చుకున్నామని తెలిపారు. విద్యార్థుల సమయం వృథా కాకూడదని.. తెలుగు యూనివర్సిటీలో ఈ ఏడాది నుంచే ఐఐహెచ్‌టీ తరగతులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది ఐఐహెచ్‌టీని స్కిల్ యూనివర్సిటీకి తరలిస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కోర్సు చేసే విద్యార్థులకు ఒక్కొక్కరికి నెలకు 2500 స్టైఫండ్ ఇస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ క్రమంలోనే.. చేనేతలకు రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. చేనేత వృత్తిపై ఆధారపడిన కుటుంబాలకు కాంగ్రెస్ సర్కార్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు రేవంత్ రెడ్డి. ఈ క్రమంలోనే.. నేతన్నలకు కూడా రుణమాఫీ ఇస్తున్నామని పేర్కొన్న సీఎం రేవంత్ రెడ్డి.. రుణమాఫీకి ఇప్పుడే ఆదేశాలు ఇస్తున్నామని ప్రకటించారు. చేనేతల సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడు ముందు ఉంటానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. కొడంగల్ నియోజకవర్గంలోని నేతన్నలతో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని వివరించారు. నేతన్న కొండా లక్ష్మణ్ బాపూజీ తన పదవిని తృణప్రాయంగా త్యాగం చేశారని గుర్తు చేశారు. అలాంటి గొప్ప వ్యక్తి పేరును.. ఐఐహెచ్‌టీకి పెట్టాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.ఇదిలా ఉంటే.. చేనేతలకు రుణమాఫీ అంశంపై పూర్తి క్లారిటీ రావాల్సి ఉంది. రైతులకు చేసినట్టుగానే 2 లక్షల మేర రుణం మాఫీ చేస్తారా.. లేదా నేతన్నలకు ప్రత్యేక విధి విధానాలు ఉంటాయా అన్నది తెలియాల్సి ఉంది. కాగా.. ఇప్పటికీ రైతు రుణమాఫీపై రగడ కొనసాగుతూనే ఉంది. రుణమాఫీ పూర్తి చేశారమని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తుంటే.. సగం మందికే ఉచ్చి మొత్తం ఇచ్చామని బడాయి చెప్పుకుంటోందని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి సమయంలో.. ఇప్పుడు చేనేతలకు రుణమాఫీ అంటూ ప్రభుత్వం ప్రకటన చేయటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

## అసెంబ్లీ కమిటీలకు చైర్మన్లను నియామకం.

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ : శాసనసభకు సంబంధించి మూడు కమిటీలను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్సోమవారం ప్రకటించారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ గా అరికెపూడి గాంధీ, ఎస్టిమేషన్ కమిటీ చైర్మన్‌గా(అంచనాల కమిటీ) పద్మావతిరెడ్డి, పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్‌గా శంకరయ్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్‌గా షాద్ నగర్ ఎమ్మెల్యే కే శంకరయ్యని నియమించారు. ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శి వి.నరసింహాచార్యులు ఉత్తర్వులు జారీ చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను తెలంగాణ శాసనసభ మొత్తంగా 3 ఆర్థిక కమిటీలను ఏర్పాటు చేసిందనమాట. అన్ని కమిటీల్లోనూ మొత్తం 12 మంది చొప్పున సభ్యులు ఉండనున్నారు.

## వరద బాధితులకు సాయం పెంపు..



**నమస్తే హైదరాబాద్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలు అతాలకుతలం అయిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని మ్మొత్తం 29 జిల్లాలను వరద ప్రభావిత జిల్లాలగా ప్రకటించారు. భారీ వరదలతో చాలా ప్రాంతాల్లో ఇళ్లు, వాకిలి కొట్టుకుపోయాయి. పశువులు, పంట పొలాలు తుడిచిపెట్టుకుపోయాయి. ప్రజలు కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు. దీంతో వరదల వల్ల నష్టపోయిన ప్రజలను ఆదుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది. ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇండ్లు, పశువులకు ఒక్కోదానికి రూ.50 వేలు, మేకలు, గొర్రెలకు రూ.5 వేలు, పంట నష్ట పరిహారం కింద ఎకరాకు రూ.10 అందిస్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు.ఇక వరదల వల్ల పూర్తిగా నిరాశ్రయులుగా మారిన వారికి తక్షణ సాయం కింద రూ. 10 ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అయితే ఆ పరిహారం పెంచేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, ఉన్నతాధికారుల మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. వరదల్లో సర్వం కోల్పోయిన వారికి రూ.10 వేల ఆర్థిక సాయం సరిపోదని వారికి ఉదారంగా సాయం ఇవ్వాలని తాజాగా ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. వరదల్లో మునిగిన ఇంటి మరమ్మతుల కోసం రూ.6,500, కొత్త బట్టల కోసం రూ.2,500, ఇంటి యజమానికి 30 రోజుల పనిదినాలకు రోజుకు రూ.200 చొప్పున రూ.6 వేలు, బురదలో కూరుకుపోయిన వస్తువుల కోసం రూ.2,500 కలిపి మ్మొత్తంగా ప్రతి ఇంటికి రూ.17,500 సాయంగా

2లో

# 2 లక్షల రుణమాఫీ

## మంత్రి తుమ్మల కీలక ప్రకటన



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం రూ.2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేసిన సంగతి తెలిసిందే. మ్మొత్తం మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో జమ చేసింది. తొలి విడతలో రూ. లక్ష వరకు, రెండో విడతలో రూ.లక్షన్నర వరకు, మూడో విడతలో రూ. 2 లక్షల వరకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. కాగా.. రైతు రుణమాఫీపై తాజాగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కీలక ప్రకటన చేశారు. ఈ పంట కాలంలోనే రైతు రుణమాఫీ పూర్తిగా అమలు చేస్తామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాదిరిగా ఐదేళ్లు పాటు కాలయాపన చేయబోమని స్పష్టం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొదటిసారి రూ.లక్ష రుణమాఫీకి 4 వాయిదాలు తీసుకున్నారని మంత్రి తుమ్మల దుయ్యబట్టారు. రెండోసారి ఐదేళ్ల కాలంలో సగం మంది అన్నదాతలకే మాఫీ అమలు చేశారన్నారు. 20.84 లక్షల మంది రైతులకు రుణమాఫీ ఎగ్గొట్టారని దుయ్యబట్టారు. అందులోనూ 2.26 లక్షల మంది రైతుల అకౌంట్లలో రూ.1,419 కోట్లు జమకాక తిరిగి ప్రభుత్వ ఖజానాకు మళ్లించారని ఆరోపించారు. తమ ప్రభుత్వంలో మాత్రం ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ

2లో


# క్యాన్సర్ రోగులకు కేంద్రం తీపికబురు..!



**నమస్తే హైదరాబాద్ :** క్యాన్సర్ రోగులకు కేంద్రం శుభవార్త చెప్పింది. క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే మందుల ధరలపై జీఎస్టీని తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. జీఎస్టీ కౌన్సిల్ 54వ సమావేశం సోమవారం జరిగింది. అనంతరం నిర్మలా సీతారామన్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు. క్యాన్సర్ మందులతో పాటు స్నాక్స్‌పై జీఎస్టీ రేట్లను తగ్గిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అనుబంధ విద్యాసంస్థలను జీఎస్టీ నుంచి మినహాయించినట్లు తెలిపారు. వాణిజ్య ఆస్తులను అద్దెకు ఇవ్వడం రివర్స్ ఛార్జ్ మెకానిజం కిందకు తీసుకువస్తామని ఆర్థిక మంత్రి చెప్పారు. క్యాన్సర్ మందులపై జీఎస్టీని 12శాతం నుంచి 5శాతానికి తగ్గించామని.. దాంతో ఖర్చును మరింత తగ్గించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఎంపిక చేసిన స్నాక్స్‌పై పన్నును 18శాతం నుంచి 12శాతానికి తగ్గించాలని జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించిందని చెప్పారు. ఇక ఆన్‌లైన్ గేమింగ్ ఆదాయం ఆరు నెలల్లో 412శాతం పెరిగి రూ.6,909 కోట్లకు చేరుకుందని తెలిపారు. రేట్ల హేతుబద్ధీకరణపై జీఓఎం స్టేటస్ రిపోర్టును సమర్పించాల్సి ఉందని ఆర్థిక మంత్రి తెలిపారు.

2లో

## హైడ్రాపై విశ్వాసం పోతోంది : బండి సంజయ్



**నమస్తే హైదరాబాద్ :** కరీంనగర్ : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను దారి మళ్లించేందుకు 'హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వంహైడ్రామాలాడుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ఆరోపించారు. కరీంనగర్ క్లాక్ టవర్ వద్ద బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు.గత కొద్దిరోజులుగా హైడ్రా వ్యవహరిస్తున్న తీరును చూస్తుంటే విశ్వాసం పోతోందన్నారు.

2లో

# వరద బాధితులకు సాయం పెంపు..

అందించాలని నిర్ణయించినట్లు సమాచారం.వరదల్లో పూర్తిగా మునిగి వరిపంట దెబ్బతిన్న రైతులకు ఎకరానికి రూ.12 వేలు, వరి కాకుండా ఇతర పంటలకు ఎకరానికి రూ.10 వేలు సాయం చేసేందుకు సిద్ధమయ్యారు. వరదల్లో సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకునేందుకు అన్ని మార్గాలను అన్వేషించాలని సీఎం రేవంత్ అధికారులను సూచించినట్లు తెలిసింది. అయితే వరద సాయం పెంపుపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. కాగా, గత వారం కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా 117 గ్రామాల్లో ఇళ్లకు, పంటలకు తీవ్ర నష్టం జరిగినట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది. ప్రతి ఇంటికి, పంటకు ఎంత నష్టం వాటిల్లిందనే పూర్తి వివరాలను క్షేత్రస్తాయిలో అధికారులు సేకరించారు. ఈ నివేదికను సాయం కేంద్రం కేంద్రానికి పంపాలని ప్రభుత్వం భావిస్తోంది.

# 2 లక్షల రుణమాఫీ

చేసినట్లు చెప్పారు. సరైన వివరాలు ఉన్న అన్నదాతల అకౌంట్లలో రుణమాఫీ డబ్బులు జమ చేశామని అన్నారు.మొదటి పంటకాలంలోనే 22 లక్షల మందికి రూ.18 వేల కోట్లు ఒకే విడతలో నిధులు విడుదల చేసినట్లు చెప్పారు. కొందరికి సాంకేతిక కారణాల వల్ల రైతు రుణమాఫీ కాలేదని.. వారికి కూడా మాఫీ వర్తింపజేస్తామన్నారు. ఇప్పటికే 2.65 లక్షల మంది వివరాలు సేకరించినట్లు చెప్పారు. ఈ పంట కాలంలోనే వారందరికీ రుణమాఫీ వర్తింప జేయనున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు.

## క్యాన్సర్ రోగులకు కేంద్రం తీపికబురు..!

రేట్ల హేతుబద్ధీకరణపై జీఓఎం స్టేటస్ రిపోర్టును సమర్పించాల్సి ఉందని ఆర్థిక మంత్రి తెలిపారు. ఒకటి రియల్ ఎస్టేట్, మరొకటి రేట్ల హేతుబద్ధీకరణపై స్టేటస్ రిపోర్ట్‌ను సమర్పించాల్సి ఉందన్నారు. ఆన్‌లైన్ గేమింగ్, క్యాసినోల స్థితిగతులను సైతం కౌన్సిల్ సమావేశంలో ప్రదర్శించినట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. క్యాసినో ఆదాయం 30శాతం పెరిగిందని తెలిపారు. ఆరోగ్య బీమాపై మంత్రుల బృందం అక్టోబర్ చివరి నాటికి నివేదికను సమర్పిస్తామని ఆర్థిక మంత్రి తెలిపారు. జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆరోగ్య బీమాపై జీఎస్టీని ఎత్తివేసే నిర్ణయం తీసుకోలేదని.. నిర్ణయాన్ని ప్రస్తుతానికి వాయిదా వేశామన్నారు. ఆరోగ్య బీమాపై రేటును అంచనా వేయడానికి జీఎస్టీ కౌన్సిల్ మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ మంత్రుల బృందం అక్టోబర్ చివరి నాటికి నివేదిక అందజేస్తుందని వివరించారు. అంతేకాకుండా మతపరమైన తీర్థయాత్రల కోసం హెలికాప్టర్ సేవల నిర్వహణపై పన్నును ఐదు శాతానికి తగ్గించాలని జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించింది. ఈ విషయాన్ని ఉత్తరాఖండ్ ఆర్థిక మంత్రి ప్రేమ్ చంద్ అగర్వాల్ సోమవారం వెల్లడించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేదార్‌నాథ్, బద్రీనాథ్ తదితర తీర్థయాత్రలకు భక్తులను తీసుకెళ్లే హెలికాప్టర్ సేవలపై పన్ను 18శాతం నుంచి 5శాతానికి తగ్గించారు. ఇంతకు డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా రూ.2వేల వరకు చిన్న డిజిటల్ లావాదేవీల కోసం బిల్‌డెస్క్, సీసీ ఎవెన్యూ తదితర చెల్లింపు అగ్రిగేటర్లపై (%ూూ%) 18 శాతం జీఎస్‌టి విధించే అంశాన్ని కౌన్సిల్ సిఫార్సు కమిటీకి సూచించిందని అగర్వాల్ చెప్పారు. ప్రస్తుతం, అగ్రిగేటర్లు రూ.2వేల కంటే తక్కువ లావాదేవీలపై జీఎస్టీ మినహాయించారు.

## హైడ్రాపై విశ్వాసం పోతోంది : బండి సంజయ్

సామాన్యులను కూడా ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను మొదట హైడ్రాకు సపోర్ట్ చేసిన. పెద్దలు అక్రమంగా కట్టుకున్న భవనాలను, విల్లాలను, ఫాంహౌజ్‌లను కూలిస్తే సమర్థించిన. కానీ, పొట్టకూటి కోసం వ్యాపారం చేసుకునే షాపులను, పేదల ఇండ్లను కూలుస్తున్నరు. ఇకపై ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. హైడ్రా వ్యవహరిస్తున్న తీరు సరికాదు. ఎందుకీ హైడ్రామాలు? అక్రమ భవనాలకు, ఎఫ్ టీఎల్, బఫర్ జోన్లలో కడుతున్న ఇండ్లకు పర్మిషన్ ఎందుకు ఇచ్చారు? ఇప్పుడెందుకు కూలుస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించండి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ, సెప్టెంబర్ 9 (నమస్తే హైదరాబాద్) ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్, ఇతర అధికారులు వినతులను స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత శాఖల ఉన్నతాధికారులను చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజల నుండి 92 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ నారాయణ, ఇతర జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## యువకరత్న 2024 అవార్డు అందుకున్న కొలకలూరి నవీన్ కుమార్

ఘట్కేసర్ సెప్టెంబర్ 9 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, జి సి ఎస్ శ్రీ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువకరత్న అవార్డ్స్2024 ను చైర్మన్ వి ఆర్ శ్రీనివాస్ రాజు ప్రకటించారు, యువకరత్న అవార్డును బీర్ల ఐలయ్య ( ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్) చేతుల మీదుగా కొలకలూరి నవీన్ కుమార్ కు అందజేశారు. అవార్డు గ్రహీత కొలకలూరి నవీన్ కుమార్ మాట్లాడుతూ నేను చేసిన సేవలు గుర్తించి ఈ అవార్డు ప్రకటించినందుకు విఆర్ శ్రీనివాస్ రాజుకి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను, ఈ అవార్డుతో మరింత ప్రజాసేవ చేసేందుకు నాకు ధైర్యాన్ని ఇచ్చినట్లు అయ్యింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో (ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్) బీర్ల ఐలయ్య, ముషీరాబాద్ ఎమ్మెల్యే మూట గోపాల్, సీనియర్ యాక్టర్ తిరుపతి దొరయ్య, హీరో సుమన్,




తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని ఆశీస్సులు ప్రతిఒక్కరిపై ఉండాలి : ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ హాఫీజ్ పెట్ డివిజన్ లో ఏర్పాటు చేసిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ గణనాథుని ఆశీస్సులు ప్రతిఒక్కరిపై ఉండాలని, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ గణనాథుని వేడుకునట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బాబు గౌడ్, అవినాష్ గౌడ్, అరవింద్ గౌడ్, అన్వేష్ గౌడ్, బన్నీ గౌడ్, లక్కీ గౌడ్, ప్రణవ్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు

## పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుంది : ఎమ్మెల్యే గాంధీ

పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. సోమవారం శేరిలింగంపల్లి మండల పరిధిలోని కొండాపూర్,గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హాఫీజ్ పెట్, చందానగర్ ,భారతి నగర్ డివిజన్లకు సంబంధించి కల్యాణ లక్ష్మి ,షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 111 మంది లబ్ధిదారులకు రూ. కోటి 11లక్షల 12వేల 876 ఆర్థిక సహాయాన్ని మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గాంధీ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు.నిరుపేదల అడా బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా కల్యాణ లక్ష్మీ షాది



ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ రెడ్డి, బాలింగ్ గౌతమ్ గౌడ్ ,శ్రీనివాస్ యాదవ్ , అన్వర్ షరీఫ్, గంగాధర్, ప్రసాద్, చంద్రిక ప్రసాద్ గౌడ్, సుప్రజ మరియు లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యూపీఐ మోసాలకు పాల్పడుతున్న ముఠాను అదుపులోకి తీసుకున్న సైబరాబాద్ పోలీసులు





నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : బజాజ్ ఎలక్ట్రానిక్స్‌ను టార్గెట్ గా యూపీఐ పేమెంట్ల ద్వారా మోసాలకు పాల్పడుతున్న రాజస్థానీ ముఠాను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. రాజస్థాన్‌కు చెందిన 13 మంది నిందితుల నుంచి రూ. 1.72 లక్షల నగదుతో పాటు 50 లక్షల రూపాయల విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్ సిసిఎస్, కె బి హెచ్ బి, మాదాపూర్, నార్సింగి పోలీసులు సంయుక్త ఆపరేషన్ నిర్వహించి నిందితులను పట్టుకున్నామని సైబరాబాద్ డీసీపీ నరసింహ మీడియా సమావేశంలో తెలిపారు. నిందితులంతా బజాజ్ ఎలక్ట్రానిక్ షోరూమ్‌లలో వివిధ వస్తువులు కొనుగోలు చేశాక యూపీఐ ద్వారా చెల్లింపులు చేస్తారు. బజాజ్ ఎలక్ట్రానిక్స్ ఫిర్యాదుతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సైబరాబాద్ డీసీపీ నరసింహ తెలిపారు.ఈ ముఠా చెల్లింపులు చేయడానికి బజాజ్ షోరూమ్‌లోని క్యూఆర్ కోడ్‌ను రాజస్థాన్‌లోని సహచరులకు పంపుతారని డీసీపీ నరసింహ తెలిపారు. అక్కడి నుంచి క్యూఆర్ కోడ్‌తో డబ్బులు పంపిస్తారు. ఎలక్ట్రానిక్స్ వస్తువులు డెలవరీ అయ్యాక పొరపాటున వేరే ఖాతాకు డబ్బు బదిలీ చేశామంటూ ఛార్జ్ బ్యాక్ ఆప్షన్ ద్వారా తిరిగి డబ్బు పొంది మోసానికి పాల్పడుతున్నట్లు వెల్లడించారు. అనంతరం ఆ వస్తువులను ఇతరులకు అమ్మి ఈ ముఠా సొమ్ము చేసుకుంటున్నారు. రాజస్థాన్‌కు చెందిన 20 నుంచి 25 ఏళ్ల వయసు ఉన్న యువకులంతా కలిసి ఈ ముఠాగా ఏర్పడ్డారని, రెండు నెలలుగా 1,125 లావాదేవీలు నిర్వహించినట్లు డీసీపీ వెల్లడించారు. రాజస్థాన్‌కు ప్రత్యేక బృందాలను పంపించి ప్రధాన సూత్రధారులను అదుపులోకి తీసుకుంటామని స్పష్టం చేశారు.

## రాములు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బింగి యోగేష్ యాదవ్

బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్ ): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ ద్వారకా నగర్ ఫేస్ -1 నివాసి రాములు భార్య లక్ష్మి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకొని బీజేవై ఫౌండేషన్ సభ్యులు బింగి యోగేష్ యాదవ్ వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఫౌండేషన్ ద్వారా ఐదు వేల (5000)రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు..



# కాళోజీ రచనలు భావితరాలకు స్ఫూర్తిదాయకం-జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



హనుమకొండ, సెప్టెంబరు 09 కాళోజీ నారాయణరావు రచనలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. సెప్టెంబరు 9 సోమవారం కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని నక్కలగుట్ట కాళోజీ సెంటర్ వద్ద వారి విగ్రహానికి కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాకవి శ్రీ కాళోజీ నారాయణరావురచనల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిన కాళోజీ చిరస్మరణీయులని అన్నారు. కాళోజి రచనలు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తాయని అన్నారు. శ్రీ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర భాషా సాస్కృతిక దినోత్సవంగా ప్రకటించడం జరిగిందని, మహనీయులు శ్రీకాళోజీనారాయణ రావు జ్ఞాపకంగా వారి జయంతిని భాషా సాస్కృతిక దినోత్సవంగా ప్రకటించడం వారికి సముచిత స్థానంకల్పించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అక్షరం ద్వారా లక్షల మందిని కదిలింప చేయవచ్చనే ఆయన ఆలోచనను నేటితరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ కోరారు. కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డీ మాట్లాడుతూ సమాజానికి సంబంధించిన ఏ సమస్యకైనా స్పందించి సగటు మనిషితరపున నిలబడి నేనున్నానని ధైర్యం చెప్పిన ఒక ఆత్మవిశ్వాసం, ఒక ఆత్మగౌరవం. ఏ ఆలోచనధోరణికి చెందినమనిషైనా గౌరవించిన ఆరుద్యైన వ్యక్తి శ్రీకాళోజీ నారాయణరావు అని అచ్చమైన మనిషికి నిర్వచనం కాళోజీ నారాయణరావు. వారి కవితలు సగటు మనిషిని అన్యాయంపై పోరాడేలా చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలివ్వండి!

## తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల వేదిక



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) : తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీల పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమ జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇండ్ల స్థలాలను ఇవ్వాలని "తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల వేదిక (%ఖజీఎ%)" రాష్ట్ర కన్వీనర్ భారత సుదర్శన్ సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల పోరాటాలు, త్యాగాల వల్లనే స్వరాష్ట్ర ఏర్పాటు సాకారమైందని, స్థబ్ధంగా ఉన్న తెలంగాణ ఉద్యమాన్ని ఉద్ధృతం చేయడంలో "తెలంగాణ జర్నలిస్టులు'' పోషించిన పాత్ర అసమాన్యమైనదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇస్తామని ప్రకటించడాన్ని ఆహ్వానిస్తున్నామన్నారు. తెలంగాణ ఉద్యమ జర్నలిస్టులకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఇండ్లస్థలాల ప్రక్రియను వెంటనే చేపట్టాలని 'తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల వేదిక' కన్వీనర్ భారత సుదర్శన్ అన్నారు.

# పీసీసీ చీఫ్ పదవి బీసీలకు ఇచ్చిన గౌరవంగా భావిస్తున్నాం

- వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్
- బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు



హనుమకొండ, సెప్టెంబర్ 9 (నమస్తే హైదరాబాద్) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా బీసీ సామాజిక వర్గానికి చెందిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ మొదటినుండి రాష్ట్రంలో 60 శాతం జనాభా ఉన్న బీసీలకే పీసీసీ పీఠం ఇవ్వాలని తాము చేసిన పోరాటం ఫలించిందని అనివార్యంగా బీసీలకు పిసిసి పీఠం కట్టబెట్టడాన్ని తమ స్వాగతిస్తున్నామని అని తెలిపారు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ బీసీల ఆకాంక్షలను గౌరవించి సామాజిక సమీకరణలు దృష్టిలో పెట్టుకొని చివరికి బీసీలకు పిసిసి పీఠం కట్టబెట్టి బీసీలను గౌరవించినట్లుగా భావిస్తున్నామని, ఇందుకు బిసి సమాజం తరపున రాహుల్ గాంధీకి, ఏసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కు ధన్యవాదాలు తెలిపారు. అతి సామాన్యమైన బీసీ కుటుంబంలో పుట్టి అచంచలుగా పిసిసి స్థాయికి ఎదిగిన మహేష్ కుమార్ గౌడ్ కు తెలంగాణ రాష్ట్రంలోని బీసీల తరుపున అభినందనలు తెలుపుతున్నామన్నారు.

# ఎల్ బి కళాశాలలో బతుకమ్మ, రంగోళి సంబరాలు



హనుమకొండ, సెప్టెంబర్ 9 (నమస్తే హైదరాబాద్) వరంగల్ ములుగు రోడ్డులోని ఎల్ బి విద్యా కళాశాలలో ఆర్ట్, డ్రామా లో భాగంగా సోమవారం బతుకమ్మ , రంగోలి, మెహెంది కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. బిఎడ్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు కోర్సు లో భాగంగా ఆర్ట్, డ్రామా సంబంధిత సహపాఠ్య కార్యక్రమాలను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ చదువులోనే కాకుండా ఇతర కళలందు కూడా ముందుండాలని రాబోయే తరానికి సంస్కృతి సంప్రదాయాలను అందించే బాధ్యత ఉపాధ్యాయులదే అని అన్నారు.. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ ఉదయ రేఖ తో పాటు లెక్చరర్లు ఉమ మహేశ్వరి, శ్రీలత, మంజుల, మమత, ధనలక్ష్మి, శారద, స్వప్న, రజిత, రాధ, నీలోఫర్, కుమారస్వామి, రామయ్య, నాన్ టీచింగ్ స్టాఫ్ సుమన్, వెంకన్న, అటెండర్లు అనిత, స్వప్న, చంద్రయ్య, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిసిసి అధ్యక్షుడి గా మహేష్ కుమార్ గౌడ్ నియాకంపట్ల హర్షం

## మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండగాని సుధాకర్ గౌడ్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 09: కాంగ్రెస్ పార్టీకి వీర విధేయుడుగా ఉంటున్న బీసీ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ శాసనమండలి సభ్యుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను తెలంగాణ పిసిసి అధ్యక్షుడి గా నియమిం చడం పట్ల తుంగతుర్తి మండల నాయకులు గుండగాని సుధాకర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ అభివృద్ధికి నిరంతరం చిత్తశుద్ధితో పనిచేసే మహేష్ కుమార్ గౌడ్ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసి అంచలంచెలుగా ఎదుగుతూ వచ్చిన మహేష్ కుమార్ గౌడ్ ను పిసిసి అధ్యక్షుడిగా నియ మించడంతో కష్టపడి పనిచేసే కార్య కర్తలకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం దక్కుతుందని మరో మారు స్పష్టం చేసిందన్నారు.సబ్బండ వర్గాల సంక్షేమానికి పెద్ద పీట వేసి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ పిసిసి అధ్యక్షుడుగా మహేష్ కుమార్ గౌడ్ నియమించి బడుగు బలహీన వర్గాలకు బాసట గా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ల సమిష్టి నాయకత్వం లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా ఎదుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగిస్తుందన్నారు. అదేవిధంగా తెలంగాణ వ్యవసాయ కమిషన్ చైర్మన్ గా నియమితులైన కోదండరెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, విద్యాకమిషన్ చైర్మన్ గా నియమితులైన ఆకునూరి మురళి లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్.ఐలు





హనుమకొండ, సెప్టెంబర్ 9 (నమస్తే హైదరాబాద్) చెన్నారావు పేట్, వంగర పోలీస్ స్టేషన్ల , నూతన ఎస్.ఐలుగా బాధ్యతలు చేపట్టిన రాకేష్ రెడ్డి, దివ్య సోమవారం వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మర్యాదపూర్వకం కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేశారు. నిజాయితీ తో ప్రజలకు సేవలందిస్తూ, పోలీస్ శాఖ కీర్తి, ప్రతిష్ఠలు తీసుకరావాలని పోలీస్ కమిషనర్ ఎస్. ఐ లకు తెలిపారు.

# వరద ముంపుకు గురైన కుటుంబాలను ఆదుకున్న కార్పోరేటర్





వేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెండవ డివిజన్ సౌత్ పంచవటి కాలని రోడ్డు నంబర్ 3లో గత 5 రోజులు కురిసిన భారీ వర్షాలకు కాలనీలో మల్లేష్ మరియు రేణుక రమేష్ అనే వ్యక్తుల ఇళ్ల లోకి వరద నీటి ప్రవహించి రెండు ఇల్లు ముంపుకు గురై వారి నిత్యవసర సరుకులు నీట మునిగి పాడైపోయినవని తెలిసిన వెంటనే కార్పొరేటర్ సుభాష్ నాయక్ స్పందించి వారికీ 25 కిలోల రైస్ బ్యాగ్ లు అందించి వారిని ఆదుకున్నారు తన డివిజన్లోనీ కాలనీలలో ప్రజలకు ఎవరికి ఏ ఆపద ఉన్నా ఆదుకుంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నర్సిహ్మా రావు, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, వార్డు ఆఫీసర్ గోవింద్, పాల్గొన్నారు

# కోలాహాలంగా ప్రారంభమైన చిన్ని గణనాధుల నిమర్జనాలు



ఘట్కేసర్ సెప్టెంబర్ 9 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ ఎదులాబాద్ మినీ ట్యాంక్ బండ్ గా పిలవబడే లక్ష్మి నారాయణ చెరువు నిమజ్జన ఘాట్ లో చిన్ని చిన్ని ఘణనాధులను చేతబూని తరలి వచ్చిన భక్తులతో కిక్కిరిసి పోయింది. గణపతి బప్పా మోరియా, గణేష్ మహారాజ్ కీ జై అంటూ చిన్నారుల ఆట పాటల మధ్య ఆనందోత్సాహాలతో ఘణనాధులను నిమర్జనం చేశారు. గ్రామ ప్రజలతో పాటు ఘట్కేసర్, పోచారం మున్సిపాలిటీ చుట్టు పక్కల ప్రాంతాల నుండి భారీగా స్వంత వాహనాలల్లో కుటుంబ సమేతంగా తరలి వచ్చిన భక్తులు బతుకమ్మ ఘాట్, నిమర్జన ఘాట్ పరిసరాలల్లో మూడవ రోజు పూజలు ముగించిన అనంతరం పోయి రావయ్యా మల్లేడు అంటూ చిట్టి ఘనపయ్యలను ఆనందంగా నిమర్జనం చేశారు. ఘట్కేసర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదులు నిమర్జనాలు సజావుగా ప్రశాంతంగా సాగేలా కనీ వినీ ఎరుగని రీతిలో చేసిన ఏర్పాట్లల్లో భాగంగా రెండు క్రేన్లు ఏర్పాటు చేశారు. అనుక్షణం అక్కడే ఉంటూ ఏర్పాట్లను పర్యవేక్షణ చేస్తున్నారు. ఘట్కేసర్ పోలీసులు ఎస్ ఐ లు ప్రభాకర్, నరసింహ, శేఖర్, శ్రీకాంత్, ఏ ఎస్ ఐ లు, అదనపు సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## హెచ్ సి యు లో తెలంగాణ భాషా దినోత్సవం



నమస్తే హైదరాబాద్, శేర్లింగంపల్లి న్యూస్ : హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, తెలుగుశాఖ ఆధ్వర్యంలో గురువారం పద్మవిభూషణ్ శ్రీ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా "తెలంగాణ భాషా దినోత్సవం'' ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాఖాధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు మాట్లాడుతూ కాళోజీ జీవితం, వ్యక్తిత్వం, సాహిత్యంలో గల గొప్పతనాన్ని విశ్లేషించారు. తెలంగాణ భాష, యాస కోసం "నా గొడవ" ద్వారా తన జీవితాంతం చివరి వరకు పరితపించారని, నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా సురవరం, దాశరథి,వట్టికోట ఆళ్వార్ స్వామి లాంటి వారితో కలిసి నిజాం వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. పత్రికల, పాలకుల భాష మాత్రమే ప్రజా భాష కాదని ప్రజా వ్యవహారంలోని భాషను సగౌరవంగా ఆదరించాలని తెలిపిన భాషావాది కాళోజీ అని అభివర్ణించారు. కాళోజి కవిత్వాన్ని గురించి ఆచార్య పి వారిజారాణి "అన్నపు రాశులు ఒకచోట, ఆకలి మంటలు ఒకచోట" అంటూ ఆయన కవిత్వంలో పీడీత వర్గ నిర్మూలన కోసం పాటు పడిన విధానాన్ని తెలియజేశారు. లార్డ్ బైరన్ చెప్పిన "ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక" అన్న నినాదం ద్వారా సాహిత్య శక్తిని లోకానికి అందించారని అన్నారు. ఆచార్య వి. త్రివేణి "కాళోజీ కథల్లో వస్తుతత్త్వం" గురించి మాట్లాడుతూ కథలను చిత్రించడంలో సమకాలీన జీవితాన్ని ఆధారం చేసుకుని తెలంగాణ సమాజంలోని సమస్యలకు కథారూపం ఇచ్చారని తెలిపారు.డా. పి. విజయ్ కుమార్ "కాళోజీ భాషా వైవిధ్యం" అన్న అంశంపై ప్రసంగిస్తూ తెలంగాణ సజీవ భాషలోని ఔన్నత్యాన్ని తన జీవితాంతం నిలుపుకున్న భాషా వాది కాళోజీ అని అభివర్ణించారు.డా. బాశెట్టి లత ఈ కార్యక్రమానికి స్వాగతం, వందనసమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుశాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు, ఆచార్య డి. విజయలక్ష్మి, డా. భూక్యా తిరుపతి, కేంద్ర సాహిత్య అకాడమి యువ పురస్కార గ్రహీత రమేష్ నాయక్, పరిశోధకులు, విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి - సిఐ రఘువీర్ రెడ్డి



నాగారం,నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 9) ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి అని నాగారం మండలం సీఐ రఘువీర్ రెడ్డి అని అన్నారు. సోమవారం గణేశ్ ఉత్సవాల సందర్భంగా నాగారం మండలం ఫణిగిరి లోని ఆనంద్ గార్డెన్ యందు ఉత్సవ కమిటీలతోపాటు వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలతో సూర్యాపేట జిల్లా పోలీసు అధికారి సన్ ప్రీత్ సింగ్ , డిఎస్పీ రవి ఆదేశాల మేరకు శాంతి కమిటీ సమావేశం నిర్వహించిపలు సూచనలు చేశారు . ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గణేష్ మండపాల దగ్గర సేఫ్టీ మెజర్మెంట్స్ ఉపయోగించాలని, ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా కానీ షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం ఉందని ప్రమిదల వలన కూడా ఫైర్ యాక్సిడెంట్ జరిగే అవకాశం ఉందని తక్షణమే నివారించుటకు ప్రతి మండపం దగ్గర ఇసుక, బేకింగ్ సోడా 5 కిలోలు సిద్ధంగా ఉంచుకోవాలని, గణేష్ మండపాల దగ్గర సీసీ కెమెరాలు అమర్చుకోవాలని అన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గణేష్ ఉత్సవ కమిటీలకు బాణాసంచాలు, డిజే లకు అనుమతి లేదని అన్నారు. సుప్రీంకోర్టు నిబంధనల మేరకు ఉత్సవాలు జరుపుకోవాలని తెలియజేశారు. గణేష్ఉత్సవాలు భక్తి భావంతో జరుపుకోవాలని,మండపాల దగ్గర ఉత్సవ కమిటీ సభ్యులు ఉండాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన అర్జీదారుల, కమిటీ సభ్యులే పూర్తి బాధ్యత వహించాలని,మండపాలను రోడ్లపై పెట్టరాదని, ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకే పూజా కార్యక్రమాలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవాలని అన్నారు. నిమజ్జన కార్యక్రమాలు పగలు నిర్వహించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ బ్రహ్మయ్య,స్థానిక ఎస్సై ఎం.ఐలయ్య,ఎంపీడీవో దారా శ్రీనివాస్,అన్ని గ్రామాల గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులు,యువకులు గ్రామాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 16వ ఆర్థిక సంఘం సమావేశంలో పాల్గొన్న మేయర్ అమర్ సింగ్





మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :పట్టణ స్థానిక సంస్థల ప్రతినిధులతో 16వ ఆర్థిక సంఘం చైర్మన్ డాక్టర్ అరవింద్ పణగారియా గారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ తరపున పలు అంశాలను మేయర్ అమర్ సింగ్ ఆర్థిక సంఘం దృష్టికి తీసుకెళ్లారు.

మేయర్ అమర్ సింగ్ చేసిన విజ్ఞప్తులు

1. యానిమల్ బర్త్ కంట్రోల్ కోసం తమ పట్టణ స్థానిక సంస్థ(యూఎల్బీ) నుంచి ఒక్కో దానికి దాదాపు రూ.1,600 ఖర్చు చేస్తున్నట్టు చెప్పారు. దీనికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు.
2. 2011 జనాభా లెక్కల ప్రకారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ జనాభా 55,000గా ఉందని, అయితే, ఇప్పుడు జనాభా దాదాపు 1,25,000 పెరిగినట్టు అంచనా ఉందని తెలిపారు. జనాభా అంచనాకు తగ్గట్టుగా మున్సిపల్ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.
3. యూఎల్బీ బడ్జెట్ నుంచి ప్రతి ఏడాది 10 శాతాన్ని గ్రీన్ బడ్జెట్‌గా కేటాయిస్తున్నట్లు చెప్పారు. దీనికి సైతం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని ప్రోత్సాహకం నిధులు కేటాయించాలని కోరారు.
4. ప్రభుత్వ స్థలాలు, పార్కులు అన్యాక్రాంతం కాకుండా జియోఫెన్సింగ్ చేయాలని కోరారు. ఇందుకు అవసరమైన సాంకేతికతను యూఎల్బీకి కేంద్రం అందించాలని, జియోఫెన్సింగ్ కోసం అయ్యే ఖర్చులో కొంత భాగాన్ని కేంద్ర ప్రభుత్వం భరించాలని విజ్ఞప్తి చేశారు.
5. స్ట్రాటజిక్ నాలా డెవెలప్‌మెంట్ ప్రోగ్రామ్(ఎస్ఎన్‌డీపీ)లో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రత్యక నిధులు విడుదల చేయాలని మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ గారిని కోరారు.
6. ఇంటి పన్నులు అధికంగా విధించడం వల్ల సామాన్యులు ఇబ్బంది పడుతున్నందున, ఇంటి పన్నులను పునఃపరిశీలించి, తగ్గించాలని సీడీఎంఏ డైరెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అమ్రాపాలి, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో పాటు రాష్ట్రంలో వివిధ మున్సిపల్ కార్పొరేషన్ల నుంచి మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు పాల్గొన్నారు.

## నరిగె శృతి - రమేష్ కురుమ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం





బోడుప్పల్ నమస్తే హైదరాబాద్ :బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్ ఒకటవ డివిజన్ చెంగిచర్ల క్రాంతి కాలనీ రోడ్డు నెంబర్ ఒకటి వీధి నెంబర్ నాలుగు ఐమాక్స్ లైట్స్ వద్ద శ్రీ శ్రీ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద సోమవారం రోజున నరిగె శృతి - రమేష్ కురుమ దంపతులు ( ఎన్ ఆర్ ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత )మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ లు హాజరయ్యారు. ముందుగా దంపతులు పూజాకార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ అన్నప్రసాద వితరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద అన్నదానం చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను సన్మానించిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్




కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్): ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కూకట్పల్లి ప్రభుత్వ పాఠశాలలో వందమంది ఉపాధ్యాయులను సన్మానించిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్. చదువుతూనే సమాజంలో మార్పు సాధ్యమని తల్లిదండ్రుల తర్వాత గురువే స్థానమని అలాగే గురువులను గౌరవించుకోవడం మన సంప్రదాయం బండి రమేష్ అన్నారు. టీచర్స్ సందర్భంగా పురస్కరించుకొని సోమవారం కూకట్పల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కూకట్పల్లి మండల పరిధిలోని 100 ఉపాధ్యాయులను శ్రీకాంత్ పటేల్ ఆధ్వర్యంలో బండి రమేష్ ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ మన ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యకు వైద్యానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం కేటాయించినా 10 కోట్ల నిధుల్లో రెండు కోట్ల 30 లక్షల రూపాయలు పాఠశాల సౌకర్యాలకు ఏర్పట్ల కోసం కేటాయించడం జరిగింది అన్నారు. కూకట్పల్లి మండల పరిధిలోని పలు స్కూళ్లలో సౌకర్యాలు అన్నిటిని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రమేష్ దృష్టికి తీసుకువచ్చారు తక్షణమే స్పందించి ఆయన ప్రత్యేక నిధులు కేటాయిస్తామని తెలియజేశారు అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పుష్పా రెడ్డి, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య ,మేకల రమేష్, శివ చౌదరి ,బచ్చు మల్లీ, అరుణ్ ,జ్యోతి ,కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు

## కామ్రేడ్ మావోను స్మరించుకుంటూ ప్రజా ఉద్యమాలను మరింత తీవ్రతరం చేద్దాం

### ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షులు సంపేట కాశయ్య



నాగారం, నమస్తే హైదరాబాద్:(సెప్టెంబర్ 09) మార్క్సిస్టు మావో ఉపాధ్యాయుడు కామ్రేడ్ మావో 48వ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో కామ్రేడ్ మావో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ అధ్యక్షులు సంపేట కాశయ్య మాట్లాడుతూ ఆధునిక ప్రపంచ చరిత్రలో అత్యంత ప్రభావంతమైన వ్యక్తులలో మావో ఒకరని అన్నారు .చైనాలో భూస్వామ్య విధానాన్ని రద్దు చేయుటకు కామ్రేడ్ మావో నాయకత్వంలో సుదీర్ఘ సాయుధ పోరాటం జరిగిందని అన్నారు .చైనాలో విప్లవాన్ని విజయవంతం చేయడంలో సోవియట్ యూనియన్ సహాయం తీసుకున్నాడని అన్నారు. చైనాలో మావో నాయకత్వంలో లాంగ్ మార్చ్ చేసి చరిత్రలో నిలిచారని తెలియజేశారు. విప్లవం విజయవంతమైన తర్వాత కూడా సాంస్కృతిక విప్లవానికి పిలుపునిచ్చారని అన్నారు .పాత ఆచారాలు అలవాట్లు ఆలోచనలు సంస్కృతిలో తుది ముట్టించుటకు తీవ్ర కృషి చేశారని అన్నారు. చైనాలో కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చాక మావో ప్రపంచమంతట ఆయన ఆలోచనలు సుపరిచితమని కొనియాడారు. మావో ఆలోచనలు ఆచరిస్తూ ప్రజా ఉద్యమాలను మరింత తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల ప్రజాస్వామిక విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్ కుమార్, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి ధందోలు ధనుంజయ,సంపేట కృష్ణమూర్తి,దిగోజు వీరచారి, గాడుదల శ్రీను,నర్సింగ రమేష్, సంపేట ఎల్లయ్య,వంగూరి చంద్రం,గొల్ల సోమ్మన్న, చంద్రయ్య,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..